





# Voice of Jagadguru

advaitam paramanandam

an e-magazine on advaita

## Jagadguru Vani అనుగ్రహ భాషణం నిజమైన భక్తిని పెంపొందించుకోండి



భక్తి ప్రతి ఒక్కరికీ అవసరమే, కానీ ఆ భక్తి కృత్రిమంగా ఉండకూడదు. కొంతమందికి భక్తి ఉంటుంది, కానీ వారికి సమస్యలు ఎదురైనప్పుడు, ఆ భక్తి స్థిరంగా వుండదు. దానిని బూటకమైన భక్తి అంటారు. వీరికి భగవంతుని అనుగ్రహం లభించదు. పార్వతి శివుడిని పొందడానికి తపస్సు చేసింది.

అప్పుడు ఒక బ్రహ్మచారి ఆమె వద్దకు వచ్చి, తపస్సు ఎందుకు చేస్తున్నావని అడిగాడు. "శివుణ్ణి చేరుకోవడానికి" అని అన్నది ఆమె. అప్పుడు ఆయన "శివునిలో ఏముంది? అతనికి సంపద లేదు, ఎప్పుడూ ఒక పాత ముసలి ఎద్దుపై తిరుగుతూ ఉంటాడు. శ్మశానవాటికలోని చితాభస్మాన్ని ఒంటికి పూసుకుంటాడు. బట్టలు కూడా లేవు ధరించడానికి. తన మూడు కళ్ళతో చూడటానికి వికృతంగా ఉంటాడు. ఆయన పుట్టుక గురించి ఎవరికీ తెలియదు. నీలాంటి అందమైన అమ్మాయి అతన్ని కోరుకోవడం చాలా విడ్డూరంగా వున్నది ...అని అంటాడు.

దానికి పార్వతి ఇలా జవాబిచ్చింది, నీకు శివుని గురించి తెలియదు. ఆయనకు తెలియకుండా ఇలా మాట్లాడటం సరికాదు. ఆయనకు సంపద లేదని మీరు చెప్పారు. కానీ సంపదను కోరుకునే వారందరూ ఆయన అనుగ్రహాన్ని కోరుకుంటారు. ఆయన ఒక ముసలి ఎద్దుపై తిరుగుతాడని మీరు చెప్పారు, కాని తెల్ల ఏనుగును ఎక్కి అంబారీ పై విహరించే దేవేంద్రుడు కూడా ఆయనను ఆరాధిస్తాడు. ఆయన పుట్టుక తెలియదని మీరు చెప్పారు; అది చాలా నిజం. ఆయన సనాతనుడు. ఆ పరమ శివుడే అందరినీ సృష్టించాడు. ఎందుకంటే, ఆయనకు సృష్టికర్త లేడు.

ఇక మాట్లాడాల్సిన అవసరం లేదు. మహాత్ముని నిందించేవాడికి వచ్చే పాపం, ఆ తిట్లు వినేవాడికి కూడా వస్తుంది.

न केवलं यो महतोऽपभाषते शृणोति तस्मादपि यः स पापभाक्

ఇక మీ మాట వినడానికి నేను సిద్ధంగా లేను...అని అన్నది పార్వతి.

పార్వతి యొక్క గాఢమైన భక్తికి సంతోషించిన బ్రహ్మచారి అదృశ్యమై, అతని స్థానంలో శివుడు వెంటనే ప్రత్యక్షమయ్యాడు, ఎందుకంటే ఆ బ్రహ్మచారి మరెవరో కాదు, పార్వతి భక్తిని పరీక్షించడానికి వచ్చిన మహా శివుడు.

భగవంతుని పట్ల అచంచలమైన భక్తిని అందరూ అలవర్చుకొని, ఆయన అనుగ్రహాన్ని పొందాలి.

**జగద్గురు శంకరాచార్య పరమ పూజ్య శ్రీ మహాసన్నిధానం శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి**
**శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠం, శృంగేరి.**

## నమామి భగవత్పాదం

### అధ్యాయం 8. భగవాన్ వ్యాసుడితో శంకరాచార్యుల భేటీ




శంకరుని భాష్యములను వివిధ శాఖలకు సంబంధించిన పండితులే కాకుండా వ్యాస మహర్షి కూడా తీవ్రంగా పరీక్షించారు. ఒక రోజు గంగానది ఒడ్డున శంకరుడు తన శిష్యులకు ఆ రోజు భాష్య పఠనం పూర్తి చేసినప్పుడు ఒక ముసలి బ్రాహ్మణుడు ప్రత్యక్షమయ్యాడు. బ్రహ్మ సూత్రాలపై తన వ్యాఖ్యానాల ద్వారా శంకరుడు అద్వైత సిద్ధాంతాన్ని పునః స్థాపించాడని చెప్పబడినప్పుడు, ఆ వృద్ధ బ్రాహ్మణుడు వివిధ సూత్రాలపై శంకరుని వివరణ కోరి, అనేక రోజుల పాటు సుదీర్ఘ చర్చకు దిగాడు.

ఎనిమిది రోజుల తరువాత ఆ బ్రాహ్మణుడు మరెవరో కాదు, విష్ణుమూర్తి అవతారమైన వ్యాసుడని పద్మపాదునికి తెలిసి ఈ విషయాన్ని శ్రీశంకరునికి తెలియజేశాడు. శంకరుడు అతని ముందు సాష్టాంగ నమస్కారం చేసి, భాష్యము లపై తన స్పష్టమైన అభిప్రాయాన్ని చెప్పమని ప్రార్థించినాడు. శ్రీ వ్యాసుడు, తన సూత్రముల యొక్క నిజమైన అర్థం శంకరునికి మాత్రమే తెలుసు అని, వేదాంత సూత్రాల వ్యాఖ్యానాల సహాయంతో మరియు అనేక అనుబంధ రచనల సహాయంతో, అన్ని సిద్ధాంతములను తిరస్కరించి, తద్వారా ప్రపంచంలో ప్రసిద్ధి చెందగలడని శ్రీ శంకరుని ఆశీర్వదించి, సంతోష వ్యాఖ్యలతో వ్యాసుడు లేచి వెళ్ళిపోయాడు. నేను వచ్చిన పని పూర్తి అయినది, భాష్యములను పూర్తి చేశాను, వాటిని వివరించాను మరియు అన్ని వ్యతిరేక సిద్ధాంతములను ఖండించాను' అని చెప్పి, ఆపై తన దేహ త్యాగం కోరికను వ్యక్తం చేశినాడు శంకరుడు.

వ్యాసమహర్షి 'లేదు! మీరు మీ జీవితాన్ని ఇప్పుడే ముగించకూడదు. పాండిత్యం లేని చాలా మంది పండితులు, గర్వితులై విజృంభిస్తున్నారు, మీరు వారిని ఓడించవలసి ఉంటుంది, లేకపోతే మీ నుండి పుట్టిన ఈ ఆధ్యాత్మిక స్వేచ్ఛ శిశు దశలోనే నశిస్తుంది. మీ వ్యాఖ్యానం చదివిన ఈ హర్షాతిశయం నన్ను ఒక వరం ఇవ్వడానికి ప్రేరేపిస్తుంది. సృష్టికర్త మీకు ఎనిమిది సంవత్సరాలు మాత్రమే జీవితాన్ని ఇచ్చాడు. అగస్త్యుడికి, ఇతర ఋషులకు నీ విద్య ద్వారా మీరు ఇచ్చిన తృప్తి మీకు ఆయుష్షును ఎనిమిదేళ్ళు పొడిగించింది. శివుని అనుగ్రహంతో మరో పదహారు సంవత్సరాలు జీవించు గాక! మీ వ్యాఖ్యానం చివరి వరకు ప్రకాశిస్తుంది'...అని ఆశీర్వదించినారు శ్రీ వ్యాసుల వారు. శంకరుడు వ్యాస మహర్షికి సాష్టాంగ నమస్కారం చేసిన తరువాత వ్యాస మహర్షి అంతర్ధానమయ్యారు....

(తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ)


"Namami Bhagavatpadam' - Source: Sri Madhaviya Shankara Digvijayam by Sri Vidyaranya

Our mail ID : info@voiceofjagadguru.com

# గురు పాదుకా స్తోత్రం

నాలీకనీకాశపదాహృతాభ్యాం   నానావిమోహాదినివారికాభ్యామ్ ।

నమజ్జనాభీష్టతతిప్రదాభ్యాం   నమో నమః శ్రీగురుపాదుకాభ్యామ్ ॥ 4 ॥



**అన్ని రకాల అజ్ఞాన వాంఛలను తొలగించి, సమస్త కోరికలను నెరవేర్చే  నా గురువుల యొక్క పవిత్ర పాదములకు నా నమస్కారాలు.**

నృపాలిమౌలివ్రజరత్నకాంతి-
సరిద్విరాజజ్ఝషకన్యకాభ్యామ్ ।

నృపత్వదాభ్యాం నతలోకపంక్తేః  నమో నమః
శ్రీగురుపాదుకాభ్యామ్ ॥ 5 ॥

**విషయవాంఛలలో  మునిగిపోయిన నాలాంటి వ్యక్తిని, సార్వభౌమాధికారం అనే మహోన్నత స్థానానికి ఎత్తగలిగే పాదములకు నేను నమస్కరిస్తాను. రాజుల కిరీటాన్ని అలంకరించే అమూల్యమైన రత్నముల వలె ప్రకాశించే నా గురువుల యొక్క పవిత్ర పాదములకు నా నమస్కారాలు.**

పాపాంధకారార్కపరంపరాభ్యాం  తాపత్రయాహీంద్రఖగేశ్వరాభ్యామ్ ।

జాడ్యాబ్ధిసంశోషణవాడవాభ్యాం  నమో నమః శ్రీగురుపాదుకాభ్యామ్ ॥ 6 ॥


**ఏ పాదములు చీకటి అనే పాపములను తరిమివేసే సూర్య కిరణములు వంటివో, బాధలు అనే పాములను తరిమివేసే గ్రద్దలు వంటివో, అజ్ఞాన సముద్రాన్ని ఎండగట్టే బడబాగ్ని లాంటిదో, అట్టి గురువుల యొక్క పవిత్ర పాదములకు నా నమస్కారములు.**

# గురు అష్టకం స్తోత్రం

విదేశేషు మాన్యః, స్వదేశేషు ధన్యః, సదాచార వృత్తేషు మత్తో న చాన్యః |

గురోరంఘ్రి పద్మే మనస్చేన లగ్నం, తత: కిమ్ తత: కిమ్, తత: కిమ్ తత: కిమ్ ||4

విదేశములలో గౌరవింపబడి, స్వదేశములో ధనవంతునిగా ధన్యత చెంది, సదాచార వృత్తి లో గొప్పగా జీవించువాడవని కీర్తించబడినా, గురువు పాదముల వద్ద నిలపలేని మనస్సు ఉండి ఏమి లాభం? ఏమి లాభం? ఏమి లాభం? ఏమి లాభం?



క్షమా మండలే భూప భూపాల వృంద్తై, సదా సేవితం యస్య పాదారవిందం |

గురోరంఘ్రి పద్మే మనస్చేన లగ్నం, తత: కిమ్ తత: కిమ్, తత: కిమ్ తత: కిమ్ ||5

నీ పాదములను ప్రపంచంలోని చక్రవర్తులు, రాజులు, రారాజులు నిరంతరం ఆరాధించవచ్చును, కానీ గురు పాదముల వద్ద నిలపలేని మనస్సు ఉండి ఏమి లాభం? ఏమి లాభం? ఏమి లాభం? ఏమి లాభం?

యశో మే గతమ్ దిక్షు దాన ప్రతాప జగద్వస్తు సర్వమ్ కరే యః ప్రసాదత్ |

గురోరంఘ్రి పద్మే మనస్చేన లగ్నం తత: కిమ్ తత: కిమ్, తత: కిమ్ తత: కిమ్ ||6

దాన గుణం వలన నీ కీర్తి అన్ని దిశల వ్యాపించినా, నీ పరాక్రమం వల్ల ప్రపంచం మొత్తం నీ పక్షాన ఉన్నప్పటికీ, గురు పాదముల వద్ద నిలపలేని మనస్సు ఉండి ఏమి లాభం? ఏమి లాభం? ఏమి లాభం? ఏమి లాభం?

Our mail ID : info@voiceofjagadguru.com

## ||आत्मबोध:|| ||ātmabodha:|| తెలుగు అనువాదము - శ్రీ భాస్కరానంద నాథ

प्रकाशोऽर्कस्य तोयस्य शैत्यमग्नेर्यथोष्णता ।
स्वभावः सच्चिदानन्द- नित्यनिर्मलतात्मनः ॥ २४ ॥

ప్రకాశోఽర్కస్య తోయస్య శైత్యమగ్నేర్యథోష్ణతా .
స్వభావః సచ్చిదానంద- నిత్యనిర్మలతాత్మనః .. 24 ..

సూర్యుని స్వభావము ప్రకాశము, నీటి స్వభావము చల్లదనము, అగ్ని యొక్క స్వభావము ఉష్ణము అలా ఆత్మ యొక్క స్వభావము నిత్యత్వము, సమానత్వము, సత్యము, చైతన్యము మరియు ఆనందము.

आत्मनः सच्चिदंशश्च बुद्धेर्वृत्तिरिति द्वयम् ।
संयोज्य चाविवेकेन जानामीति प्रवर्तते ॥ २५ ॥

ఆత్మనః సచ్చిదంశశ్చ బుద్ధేర్వృత్తిరితి ద్వయం .
సంయోజ్య చావివేకేన జానామీతి ప్రవర్తతే .. 25 ..




ఆత్మ యొక్క సద్రూపము, చిద్రూపము అయిన అంశను బుద్ధి తో కలుపుకొని జీవుడు "నేను తెలుసుకొనుచున్నాను". అని ప్రవర్తించు చున్నాడు.

आत्मनो विक्रिया नास्ति- बुद्धेर्बोधो न जात्विति ।
जीवः सर्वमलं ज्ञात्वा ज्ञाता द्रष्टेति मुह्यति ॥ २६ ॥

ఆత్మనో విక్రియా నాస్తి- బుద్ధేర్బోధో న జాత్వితి .
జీవః సర్వమలం జ్ఞాత్వా జ్ఞాతా ద్రష్టేతి ముహ్యతి .. 26 ..

ఆత్మ ఎప్పుడూ సాక్షీ భూతముగా వుంటుంది ఏ పనీ చేయదు, బుద్ధికి స్వ ప్రకాశము, జ్ఞానము లేదు. జీవుడు భ్రమ వలన అంతా నేనే, అన్నింటికీ కర్తను నేనే అని అనుకుంటూ వుంటాడు.

(Will continue….)

Jagadguru Śankarācārya His Holiness Mahāsannidhānam Śrī Śrī Srī Bhāratī Tirtha Mahāswāmiji


Our mail ID : info@voiceofjagadguru.com

**Aparokṣānubhūtī** అపరోక్షానుభూతి

निर्विकारो निराकारो निरवद्योऽहमव्ययः ।
नाहं देहो ह्यसद्रूपो ज्ञानमित्युच्यते बुधैः ॥२५॥

నిర్వికారో నిరాకారో నిరవద్యోఽహమవ్యయః .
నాహం దేహో హ్యసద్రూపో జ్ఞానమిత్యుచ్యతే బుధైః ..25..




నేను (ఆత్మ) ఏ మార్పు లేకుండా, రూపం లేకుండా, వికారములు లేకుండా, క్షీణత లేకుండా ఉన్నాను; నేను అస్తిత్వం లేని శరీరాన్ని కాదు.... అనునదే బుద్ధి జీవులు తెలుసుకున్న యదార్ధ జ్ఞానం.

निरामयो निराभासो निर्विकल्पोऽहमाततः ।
नाहं देहो ह्यसद्रूपो ज्ञानमित्युच्यते बुधैः ॥२६॥

నిరామయో నిరాభాసో నిర్వికల్పోఽహమాతతః .
నాహం దేహో హ్యసద్రూపో

నేను పరిశుద్ధ ఆత్మను, నేను ఏ రోగానికి గురికాలేదు, నేను అన్ని వికారములకు అతీతుడిని, మరియు సర్వవ్యాపితుడిని, నేను జడ పరార్ధమైన శరీరాన్ని కాదు. దీన్నే వివేకవంతులు 'నిజమైన జ్ఞానం' అంటారు.

निर्गुणो निष्क्रियो नित्यो नित्यमुक्तोऽहमच्युतः ।
नाहं देहो ह्यसद्रूपो ज्ञानमित्युच्यते बुधैः ॥२७॥

నిర్గుణో నిష్క్రియో నిత్యో నిత్యముక్తోఽహమచ్యుతః .
నాహం దేహో హ్యసద్రూపో జ్ఞానమిత్యుచ్యతే బుధైః ..27..

నేను నిర్గుణడను, నేను ఎటువంటి కర్మలు, వాసనలు లేని వాడిని, నేను శాశ్వతుడిని, ఎల్లప్పుడూ స్వేచ్ఛగా, నాశనము లేనివాడిని, నేను అస్తిత్వం లేని శరీరాన్ని కాదు. దీన్నే వివేకవంతులు 'నిజమైన జ్ఞానం' అంటారు.

(Will Continue…)

Our mail ID : info@voiceofjagadguru.com

## శృంగేరి లేఖలు (Letters of Sringeri)

**Source: "Glimpses of Grace"**

జగద్గురువులు శ్రీ శ్రీ భారతీతీర్థ మహాస్వామి వారి ఆశీస్సులతో ......

# వెనుకబడ్డ బాలునికి బి.ఫార్మ్ ప్రవేశం దొరికిందా?



ఈ ఎపిసోడ్ ఒక మహిళా భక్తురాలి గురించి. ఆమెకు సమస్య ఎదురైనప్పుడల్లా శ్రీ గురుచరణ పాద పద్మములకు లొంగిపోతుంది, పూర్తి శరణాగతి చేస్తుంది. గురు దేవా, గురు దేవా, అంటూ గురు దేవుళ్ళను వదలి పెట్టదు.

12 వ తరగతి చదువుతున్న ఈ భక్తురాలి కుమారుడు తన చదువుపై దృష్టి పెట్టలేకపోయాడు, ఎందుకంటే అతని చెల్లెలు తీవ్రంగా అనారోగ్యంతో బాధపడుతూ, ఏడాది పొడవునా ఆసుపత్రిలో ఉన్నది. కొడుకు పక్కన ఉండి చదువులో అతనికి ప్రేరేపణ కలిగించకుండా, కుమార్తెకు ప్రాధాన్యత ఇస్తూ ఆమె తల్లిదండ్రులు ఆసుపత్రి లో వుండవలసి వచ్చినది.

ప్రస్తుత పరిస్థితులలో, ఆ మహిళ తన కొడుకు గురించిన తన చింతలన్నింటినీ శ్రీ వారి పాద పద్మముల చెంత వదిలివేసింది. లేకపోతే ఒక తెలివైన విద్యార్థి, బి.ఫార్మ్ చేయాలనుకున్నాడు, తనకు చేతనైనంతవరకు చేశాడు, కష్టపడి చదివినాడు, కాని మొదటి తరగతిని మాత్రమే పొందగలిగాడు. అతని CET స్కోర్లు కూడా అంత సంతృప్తికరంగా రాలేదు.

కొడుకు మణిపాల్ విశ్వవిద్యాలయంలోకి చేరడానికి ఆసక్తి చూపుతున్నాడు, ప్రవేశ పరీక్ష రాశాడు, కాని అర్హత స్కోరు కంటే వెనుక ఉన్నాడు. చిన్న పిల్లవాడు తన ఆశలన్నీ కోల్పోయాడు మరియు ఏమి చేయాలో తెలియదు. తల్లిదండ్రులు

బాలుడితో పాటు శృంగేరి వద్దకు వెళ్లారు. ఆచార్యుల వారు, వారి సమస్యను విని బాలుడిని ఉద్దేశించి, “ఓహ్, మణిపాలా! అప్పుడు మీరు తరచూ శృంగేరి వద్దకు రావాలి ”, అంటూ ఆయనను ఆశీర్వదించారు.

తమ కుమారుడికి మణిపాల్ విశ్వవిద్యాలయంలో ప్రవేశం తప్పక లభిస్తుందని ఆ జంటకు ఖచ్చితంగా అర్థమైంది. నిజంగానే బాలుడు మణిపాల్ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందాడు గురువుల ఆశీస్సులతో. తన బి.ఫార్మ్, మాస్టర్స్ చేసాడు అక్కడే మరియు ఇప్పుడు పి.హెచ్.డి చదువుతున్నాడు అదే విశ్వవిద్యాలయంలో.

బాలుడు తన జీవితాంతాన్ని ఎప్పుడూ దయా సముద్రుడు అయిన ఆచార్యులకు రుణపడి ఉంటాడు. గురువుల వాక్కుతో, ఆశీర్వాదంతో వెనుకబడ్డ తనకు మనిపాల్ లో ప్రవేశము లభించడము తాను ఎన్నటికీ మర్చిపోలేడు. స్వస్తి. (తెలుగు అనువాదము : శ్రీ భాస్కరానంద నాథ)

శ్రీ గురో పాహిమాం...పరమ దయాళో పాహిమాం...శృంగేరి జగద్గురో పాహిమాం...శ్రీ భారతీతీర్థ పాహిమాం.. శ్రీ విధుశేఖర భారతీ పాహిమాం....దాసోహం శృంగగిరి నాథ. సర్వం శ్రీ గురు చరణారవిందార్పణమస్తు.

| Editorial Board | | |
|---|---|---|
| Sri P A Murali | Hon’ Advisor | Administrator & CEO, Sri Sringeri Mutt & It’s Properties, Sringeri |
| Sri S N Krishnamurthy | Hon’ Editor | Sri Sringeri Mutt, Sringeri |
| Sri Tangirala Shiva Kumara Sharma | Hon’ Editor | Sri Sringeri Mutt, Sringeri |
| B. Vijaya Anand<br>——————————————<br>B Srimathi Veeramani | Web Director<br>——————<br>Web Asst.Director & Chief Editor | Coimbatore<br>——————————————<br>Tirunelveli |
| K M Kasiviswanathan | Hon’ Editor | Tirunelveli |
| Sri Bhaskarananda Natha | Writer/Translator | Nellore |

Our mail ID : info@voiceofjagadguru.com